

# పరిశ్రమ

పాలడుగు వెంకటేశ్వరరావు

'నమస్కారం సార్.'

క్యాంటీనుకి వెళదామని అడుగులు వేస్తున్నవాడ్ని ఆగాను. ఆగి, బుజాలమీదుగా వెనుదిరిగి చూసాను.

నన్నే !! ఆ నమస్కారం నాకే నాకే !!!

ఇన్నేళ్ళుగా అడ్డమయిన ప్రతివాడికీ నమస్కారాలు పెట్టటమేగాని పెట్టించుకోవటం అలవాటు లేని నాకు ఆనందం పుట్టుకు వచ్చింది. ఈ పెద్దమనిషికి నాలో ఏం గొప్పదనం కనబడిందీ అన్న వివికిత్స ప్రారంభమయింది నాలో.

వెనక్కి తిరిగాను. అలా సౌజన్యంతో నాకు నమస్కారం అర్పించిన ఆ యువకుడు సన్నగా పొడుగ్గా వున్నాడు. రేగిన జుట్టు, కళ్ళజోడు, చురుగ్గా చూస్తూ వున్న కళ్ళు.

అతను నవ్వుతున్నాడు. నేనూ నవ్వాను. నావద్దకు వచ్చి షేక్‌హాండిచ్చి, 'వెంకన్న ప్రభుపు 'మీరేగదాండి?' అని అడిగాడు; హార్దికంగా నవ్వి.

గతుక్కుమన్నాను. నాలో కోపం బుస్సున పొంగి వచ్చింది. కొత్త మనిషి మీద కోపం చూపించటం బావుండదని లోలోపలే అణచుకున్నాను.

మా ఆఫీసులో జనం నాకు పెట్టిన ముద్దు పేరు అదని నాకు తెల్సు. ఆ పేరుతో నన్ను ఎవరు పిల్చినా ఫైరవుతానన్న అక్కస్యుతో ప్రతివాడూ నా చాటున నన్ను ఆ పేరుతోనే వ్యవహరించటం నాకు బాధగనే వుంది. కాని ఇది చాటుమాటు 'గిల్టింగ్' అయ్యె!

దిగులుగా నిట్టూర్చాను.

'నా పేరు భాస్కరరావు బి. ఏ. అండి' అన్నాడు అతను మాటల్లోకి దిగుతూ.

'వెరీ గ్లాడ్. బి. ఏ. అంటే?!' అని కొంటెమాట వదిలాను. ఆ మాత్రం నాకు తెలీదా అన్నట్టు చిత్రంగా చూసాడు చాలా బాధపడిపోయాడు, కూడా.

'ఆ మాత్రం తెలీదా సార్ బి ఏ. అంటే బాచిలర్ ఆఫ్ ఆర్ట్స్' అన్నాడు.

'భాస్కరరావు బి. ఏ. అంటే బొగ్గులు అవంత భాస్కరరావు కూడా కావచ్చు గదా' అన్నాను. 'కొట్టారు సార్, దెబ్బ' అని పకపక నవ్వాడు. నేనూ గలగలా నవ్వాను. 'మీ సెన్సాఫ్ హ్యూమర్‌కి జోహారు' అంటూ పొగిడాడు. ఇంకా కొన్ని మాటలతో కలిపి.

ఆ పొగడ్తకి పుబ్బి— 'రండి కాఫీ తాగుదాం' అని కాంటీనుకి దారి తీసాను. ఒకమూల టేబులుమీద కూర్చుని కాఫీకి ఆర్డరిచ్చి—'ఇక చెప్పండి. ఏమిటి విషయం?' అన్నాను. భాస్కరరావు కొన్ని క్షణాలు నా వంక సూటిగా తీక్షణంగా చూసాడు, ఆ చూపు ఎంతో ఆగ్రెసివ్‌గా వుంది. అందుకే నాకు యువకులంటే ఇష్టం. కనుకనే వాళ్ళలో కలిసిపోవటాన్కి నేను ఇష్టపడతాను. అతను మొదలు పెట్టాడు.

'నేను బి ఏ. పూర్తి చేసి మూడు సంవత్సరాల నుంచీ ఏదో ఒక వుద్యోగం కోసం విన్నో వందల వేలసార్లు ప్రయత్నించినమాట వాస్తవం. ప్రతిసారీ ఓడిపోయాను అయినా నా పట్టుదలని నికమార్క ప్రయత్నాలు మానకపోవటాన్కి కారణంవుంది. మాది పెద్ద పేద కుటుంబం. నా చదువు పూర్తవటానికే మా వాళ్ళు ఎన్నో కష్టాలు పడి ఎంతో త్యాగం చేసారు. చదువు పూర్తయింది. ఇక ఏదో ఒక వుద్యోగం నాకు వస్తే సుఖపడాలని వాళ్ళు ఎంతో ఆశగా వున్నారు. ఆ పరిస్థితుల్లో ఇంకా వాళ్ళ నెత్తిమీద కూర్చోవటం అన్యాయమనిపించి ఇలాగ దేశంమీద పడ్డాను. మీ ఆఫీసులో...''

తక్కున అన్నాను; 'మా ఆఫీసులో ఖాళీలు లేవే. వెరీ సారీ.'

అతను చిరునవ్వు నవ్వాడు. 'కంగారు పడక నేను చెప్పేది పూర్తిగా వినండి సార్' అని మరల కథ కొనసాగించాడు భాస్కరరావు. కొట్టాడా దెబ్బ ?!

'ఇంతకీ నేననేది ఏమంటే మీ బెస్టు ఫ్రెండు పున్నారావు మా బంధువు. మాదీ ఆయన్దీ ఒక వూరే. గుడివాడ దగ్గర జమీ దింటకుర్రు. అంటే ఈ వూరికి మావూరు ఇరవయ్యైదు మైళ్ళు. రానూ పోనూ ఛార్జీలు అయిదు రూపాయలు. నేను వైజాగు అర్మమెంటు డిపోలో ఒక చిన్న ఉద్యోగానికి అప్లయి చేద్దామని ఈ వూరు వచ్చాను. అప్లికేషన్లు చేరటానికి ఎల్లుండి ఆఖరి రోజు. అందువలన బ్యాంకులో పది రూపాయల చలాను కట్టి ఈరోజే ఇక్కడ పోస్టు చేస్తేగాని అప్లికేషను టయిముకి అందదు. ఆ కారణంగ నేను మా వాళ్ళని మరోసారి బాధపెట్టి, అప్పు చేయించి, ఇరవై రూపాయలు పట్టుకుని ఏవాళ వుద యమే బయల్దేరి ఈ వూరు వచ్చాను. కాని ఈ విజయవాడలో బస్సు దిగగానే దరిద్ర దేవత నా బుజాలకి ఎక్కి కూర్చుంది. నేను బస్సు దిగుతూన్నప్పుడే బస్సు ఎక్కటానికి జనం తోసుకుని తొక్కుకున్నారు. ఆ తోపు లాటలో ఎవడో ఆ మహానుభావుడికి నా జేబే దొరికింది— నా పాంటు జేబు కత్తిరించి ఆ ఇరవై రూపాయిలూ పట్టుకుని పోయాడు. తర్వాత చూసుకుంటే ఏం లాభం? దిగులు పడి ఆలోచించాను. పున్నారావుగుర్తుకివచ్చాడు వెంటనే పని గడవాలి సమయంలేదు. అందు వలన మా పున్నారావు కోసం వచ్చాను. కాని ఆయనకి చిత్తూరు ట్రాన్స్ఫరయిందనీ ఇటీవలే సంసారాన్ని కూడా షిఫ్టు చేశాడనీ తెలిసి నిరాశ చెందాను. అయినా ప్రయత్నం మానలేనుగదా' అంటూ హాసించాడు. నేనూ నవ్వాను పాపం, పాపం పూర్ ఫెలో.

'ఆ పున్నారావుకి 'వెంకన్న ప్రభువు' అనే ఆయన బెస్ట్ ఫ్రండనీ, ఆయనదగ్గర డబ్బులకి కొదవలేదని కనుక ఆయన సహాయాన్ని పొందమనీ ఒక పుణ్యాత్ముడు సలహా ఇచ్చాడు. కనుక ఈ విషయంలో మీ సహాయం కోరి వచ్చాను' అన్నాడు అభ్యర్థనగా చూస్తూ.

''వెంటనే మీరు మీవూరు వెళ్ళి ఆ డబ్బు తెచ్చుకుని ఆ పని చేయవచ్చును గదా !'' అన్నాను. అతను తల అడ్డంగా వూపాడు; నన్ను తీవ్రంగా చూస్తూ నవ్వాడు.

'అది లాభంలేని పనండి.'

'ఏందువలన ?'


'ఈ డబ్బులే ఎంతో కష్టపడి తల తాకట్టుపెట్టి ఇచ్చారు, మావాళ్ళు. మేము చాలా పేదవాళ్ళం. అందువలన నేను ఇపుడు మావూరు వెళ్ళినా ఉపయోగంలేదు.'

కాఫీ వచ్చింది. కాఫీ తాగుతూ కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయేం.

'అందువలన మా పున్నారావు కి ఫ్రెండయిన మీరు నాకు ఈ సహాయంచేస్తే తప్పకుండా 'వడ్డీ'తో సహా మీ ఋణం తీర్చుకుంటాను' అన్నాడు. ఉలికిపడ్డాను. నేను వడ్డీలకి అప్పులిస్తానని 'వడ్డీల వెంకన్న ప్రభువు' అని నాకు పేరు పెట్టటమే గాక ఇలాగ వాళ్ళనీ వీళ్ళనీ


నాటినుండి నేటివరకు మేము వహించునది ప్రథమ స్థానము

**అవును మోపెడ్లలో నేటికీ ప్రథమ స్థానం వహించునది సువేగాయే**



సువేగాకు ఈ ప్రథమస్థానం ప్రారంభ దశనుండు ఉన్నది. దీనికి కారణం-శ్రేష్ఠతయందు ప్రథమ స్థానం వహించు సువేగా, అను దినము క్రొత్త అభివృద్ధులు చేస్తూ అగ్రశ్రేణియందుండుటయే.

సువేగా: మొట్టమొదటగా హార్డుక్రోమ్ అల్యూమినియం మిశ్రమ సిలిండర్లను ఉపయో గించినది. అందువల్ల, బహుకాల మన్నిక మరియు వేలకొలది అదనపు కిలోమీటర్లు.

సువేగా: బండిని సులభముగా నడుపుటకు మొట్టమొదటగా ఆటోమెటిక్ క్లచ్‌గలది. నడుపుటకు శారీరక శ్రమ అక్కరలేదు. కాస్త తక్కువ శ్రమ.

అధిక స్థిరత్వమునకు "సమ తూకముగల" ప్రత్యేక డిజైను మరియు కుదుపులులేని ప్రయా ణమునకు ముందు/వెనుక భాగములందలి సస్పెన్షన్లు, సువేగాకు అమర్చబడియున్నవి.

సువేగానుండి మరో ఉపయోగము: అమ్మకము తర్వాత విరివి అయిన అనుబంధ సర్వీసు వసతులు ఇండియా అంతటయు విడి భాగములు లభించు వసతులు అందుబాటుగలవు.

అవును. నాటికీ, నేటికీ, ఎన్నటికీ మోపెడ్లలో ప్రథమ శ్రేణి యందుండునది సువేగాయే.

**Suvega**

సువేగా సాటిలేని మోపెడ్‌కు మరొక పేరు.

**మోపెడ్స్ ఇండియా లిమిటెడ్**

తిరుపతి, ఆంధ్ర ప్రదేశ్.

కామీదకి పుసిగొల్పటం అలవాటయింది 'మా వాళ్ళ'కి. ఇంతవరకు అతనెవరో నాకు తెలియదు. పున్నారావుకి బంధువునంటాడు. అందులో నిజమెంతో? అతనికి అప్పు ఎలాగ ఇచ్చేది !'' అందువలన అడ్డప్రశ్నలు మొదలు పెట్టాను—నేను.

కాని అతను 'ఉక్కు పిండంలా' వున్నాడు. నేను 'బెల్లంపాకం' అయితే అతను 'జీళ్లపాకం' వలె వున్నాడు. నా అడ్డమయిన ప్రశ్నలకి చాలా గొప్పగా అడ్డదిడ్డమైన జవాబులు చెప్పేసి ఇక నేను అతని మాటని కాదన లేనటువంటి ఇరుకు పరిస్థితిలో నన్ను పెట్టినంత పని చేసాడు భాస్కరావు.

అందువలన ఇక 'లెక్చరు' లంకించుకున్నాను నేను.

'చూడండి. ఇంతవరకు మీరు చెప్పింది నేను విన్నాను—అవునా ?''

'నిజమే' అని ఒప్పుకున్నాడు భాస్కరరావు,

'అందువలన ఇపుడు నేను మీకు రెండు ముక్కలు చెప్పదలుచుకుంటే మీరు వింటారా ? మీ మంచికే.'

'తప్పకుండా నండి. అంతకంటేనా ?'

'బి. ఏ. లో మీకు క్లాసు వచ్చిందా ?'

లేదన్నట్టు తలాడించాడు అతను.

'బి ఏలో ఇవాళా రేపూ క్లాసు తెచ్చుకున్నవాళ్ళు చాలామంది వున్నారు. వాళ్ళంతా కూడా మీవలెనే ఉద్యోగప్రయత్నాలలో వుండి వుండాలి. ఎందువల్లనంటారా? దేశంలో నిరుద్యోగ సమస్య చాల తీవ్రంగా

# పరిశ్రమ

వుంది. లక్షలాది మంది యువకులు చదువులు పూర్తిచేసుకుని ఉద్యోగాలకోసం ఆర్రులు చాస్తూ తిరుగుతున్నారు. అందువలన ఇలాగ వుద్యోగాల కోసం తిరుగుతూ శక్తినీ సమయాన్నీ వృధాచెయ్యటం కంటె ప్రతివాడూ ఏదయినా ఒక ఉపాధి పథకాన్ని చేపట్టి ఎవరికాళ్ల మీద వాళ్లు నిలబడటం మంచిదంటాను.''

'ఇవన్నీ రోజూ పత్రికలలో చదువుతూ వున్నవే. ఏవీ ఆ పథకాలు ?' అన్నాడు.

నేను నవ్వాను. 'వెరీ సింపుల్ ! నేను చెప్పనా ? ఒక రెండు బర్రెలు పెట్టుకో. ఒక కోళ్లఫారం లాటిది పెట్టుకో. మెల్లమెల్లగా పైకి రావాలి. అందిన ఆధారాన్ని పట్టుకొని పైకి రావాలి. తెల్సిందా ?'

'సారూ ! బాగానే వుంది. కాని పెట్టుబడి ఏదీ ? ఎవరిస్తారు ?' అన్నాడు.

నేను పక పక నవ్వాను. అతను మొహం చిరగా చేసుకున్నాడు. 'మీరు చెప్పండి. ఇవాళ ఒక కోడిపెట్ట ఖరీదు ఎంత వుంటుంది ?' అని ప్రశ్న వేశాను.

'పదిహేను రూపాయలు.' అన్నాడు

'అదేమంత పెద్ద పెట్టుబడికాదు. కష్టమయిందీ కాదు. ఔనా ! ఆరంభంలో ఒకటి పెట్టుకోవాలి. అది గుడ్లు పెడుతుంది. అవి అమ్మి సంపాదిస్తావు. ఆ సంపాదనలో మరొకటి కొంటావు. తర్వాత ఇంకొకటి ఇలాగ అంచెలంచెలగా ఒక పెద్ద కోళ్ల ఫారం తయారవుతుంది. జాగ్రత్తగా వ్యాపారం చేసుకుని ఆ నాలుగు డబ్బులూ పెట్టి ఒక ముర్రాజాతి గేదెని కొంటావు కాలక్రమాన ఒక డైరీ ఫారం తయారవుతుంది. ఈ పౌల్ట్రీ ఫారం డైరీ ఫారం — వీటి వలన వచ్చిన లాభాలతో ఒక చిన్న పరిశ్రమనే పెడతావు నీ కాళ్లమీద నువ్వు నిలబడటమేగాక పది మందికి ఉపాధికల్పిస్తావు. విన్నారా ? ఇదండి పద్ధతి. అందుకు మీ యువకులే ముందుకురావాలి. సాహసం, చొరవ ఉత్సాహంవున్న యువకులే ఇటువంటి పథకాన్ని చేపట్టాలి ఇదే మీకు అనుభవజ్ఞానిగా నా సిన్సియర్ ఎడ్వయిస్. దీనికంతటికీ ఎంతో పట్టుదల కావాలి...'

అంటూ అర గంట లెక్చరు దంచాను. అతని మొహంలో హాసరేఖలు తొంగి చూసాయి. నా 'లెక్చరు' ప్రభావం అతనిమీద బాగా పని చేసింది ! ?అడ్డప్రశ్నలు వెయ్యకుండా నా సలహా లన్నిట్నీ శ్రద్ధగా విన్నాడు.

'చాలా థాంక్సండీ.' అన్నాడు, నీరసంగానే అతని మొహంనిండా దిగులు.


'నో మెన్షన్,' అన్నాను ఉత్సాహంగా. మన లెక్చరుకి పడిపోని ధీరుడెవడు.

'సార్ ! నిజంగా మీరు గొప్ప జీనియస్! మీవంటి మనిషిని కోటికి ఒకర్ని కనుక్కోగలమేమో !' అన్నాడు. ఆ ప్రశంసకి నా భుజాలు పొంగాయి. గుండెలు ఉబ్బాయి.

'ఏమండి, మీరు రచయితా?' అడిగాడు విన్నాళ్ళకి ఎటువంటి ప్రశ్న అనుకుని మరింత వుబ్బి—' 'అవును అప్పుడప్పుడు ఏదో రాస్తూ ఉంటాను. ఏం ?' అన్నాను; అతని గుర్తింపుకి అవ్యక్తమయిన ఆనందానికి లోనవుతూ కిందుమీదయాను.

'మీ మాటల్లో గొప్ప థాట్ వుంది. లాజిక్ వుంది. విషయ వివేచనవుంది. యదార్థ పరిస్థితుల్ని గొప్పగా అంచనా కట్టగల టాలెంట్ వుంది. అందుకని అలా అడిగాను. థాంక్స్ మీవంటి గొప్ప రచయితలని కలవటం నా అదృష్టం...'

అతను లేచాడు. నేనూ లేచాను. అతని మొహంలో ఏ మాత్రమూ కళలేదు. అతని మీద నాలో అవ్యాజమయిన వాత్సల్యం పొంగి వచ్చింది. నా మాటల గారడీలో పడిన అతని అమాయకత్వానికి ఎంతో జాలి పడ్డాను. పశ్చాత్తాపమూ పుట్టుకొని వచ్చింది. 'షేక్‌హేండిచ్చి,' మరి నేను వస్తానండీ. 'మెనీ మెనీ థాంక్సు,' అన్నాడు.



# సామెతల కథలు

## చావు కబురు చల్లగా చెప్పాలి

ఎక్కువ భయాన్నీ, బాధనూ, కష్టాన్నీ, కలిగించే విషయాన్నిగానీ, వార్తనుగానీ, సడన్‌గా చెప్పగూడదని దీని భావం.

దీనికొక చిట్టికథ చెబుతాను. ఒక రాజు రెండు పావురాలను పెంచాడు. ఆ పావురాలంటే ఆయనకు పంచప్రాణం. ఒకరోజున వేటకు బైలుదేరాడు. పావురాలను వదలి వెళటానికి మనస్కరించలేదు. వేటకు తప్పక వెళవల్సి ఉంది గనుక సేవకులను పిల్చి పావురాలను చాలా జాగ్రత్తగా చూస్తుండమని గట్టిగా చెప్పి వేటకు వెళ్ళాడు. రాజు వేటతో సరదాగా కాలం గడుపుతున్నాడు. ఇక్కడ రెండు పావురాలూ చచ్చిపోయాయి. అది రాజుకు తెలియపరాలి.

ఆ రోజుల్లో రాజాస్థానంలో చావుకబురు చెప్పటానికి ప్రత్యేకంగా ఒకడుండేవాడు. వాడు భయపడుతూ, అడవిలోనున్న రాజు వద్దకెళ్ళాడు. చావు కబురు వాడు వచ్చాడు, ఏమి కబురు తెచ్చాడోనని రాజు ఒక్కక్షణం భయపడ్డాడు. భయపడుతూనే చావుకబురు వాణ్ణి డేరాలోనికి పిల్చి –

"అందరూ బాగున్నారా?" అని అడిగాడు.

"చిత్తం దేవర... అంతా బాగానే వున్నారు." అని సమాధాన మిచ్చాడు చావు కబురువాడు. రాజు కొంత తేరుకుని–

"పావురాలు బాగున్నవా... ఎగురవేయు చుంటిరా?" అని అడిగాడు రాజు.

"చిత్తం...ఎగురవేసాం..."

"పది గజాలు ఎత్తైనా ఎగిరాయా.."

"యింకా పైకెగిరాయండీ..."

"మైలు ఎత్తు ఎగిరాయా?..."

"కాదండి... యింకా పైకే ఎగిరాయండీ..."

"మబ్బుల నంటుకొని వచ్చాయా?..."

"లేదండి... యింకా పైకే వెళ్ళాయండి..."

"అయితే... అవి తిరిగొచ్చాయా !..."

"తిరిగొస్తే నే నెందుకొస్తానండి..."

"చచ్చినవా?..."

"చిత్తం..." అంటూ చల్లగా చెప్పాడు చావుకబురువాడు.

– *పద్మావతీ గంగాధర్*

'ఇంతకీ ఏం నిర్ణయించుకున్నారు ?' అన్నాను జేబులో చెయ్యిపెడుతూ. ఆ వెంటనే ఐదు పదినోట్లు తీసి అతని చేతిలో పెట్టబోయాను. అతనికి హెల్ప్ చెయ్యాలన్న పౌర్ఫుల్ ఇన్‌స్టింక్ట్. 'ఎందుకు ?' అన్నాడు తీక్షణంగా చూస్తూ అతను.

'అవసరమని అడిగారుగదా! తీసుకోండి. మీకు వీలయినప్పుడు ఇవ్వరుగాని లెండి...' అని అతనిచేతుల్లో పెట్టాను ఆ రూపాయలూ.

'నో థాంక్స్' అంటూ ఆ డబ్బు తిరిగి నా చేతిలో పెట్టి గలగల నవ్వాడు. 'అదేమిటి' అన్నాను తెలబోతూ,

'నేనొక పెద్ద ఇండస్ట్రీ పెట్టబోతున్నాను దానికి ఏం పెట్టుబడి పెట్టనవసరంలేదు లెండి.'

నేనుఆశ్చర్యాన్నణచుకుని 'ఏమిటా ఇండస్ట్రీ?' అన్నాను. "ఇదా! ఇదొక గొప్ప పరిశ్రమ! ఏ మాత్రం శ్రమా, ఖర్చూ లేనిదీ ఈ దేశంలో ప్రతి వాడికీ చాలా బాగా తెలిసినటువంటిదీ పైగా చాలా చవకయినదీ చాలా గొప్ప పరిశ్రమ లెండి" అంటు ఆగాడు. ఆగి నా కళ్ళలోకి సూటిగా చూశాడు.

'అదేమిటో తెలుసుకోవాలని మీకు వింతో కుతూహలంగా వుందిగదూ ?' అన్నాడు. అవునన్నట్టు తల వూపాను.

'దీనిపేరు ఉచిత సలహాల పరిశ్రమ! కనపడిన అడ్డమయినవాడికీ ఉచిత సలహాలిచ్చి ఫీజు వసూలు చేస్తాను' గర్వంగా చూసాడు.

నేను తెల్లపోయాను!

ఏమిటి ఇతని ఉద్దేశ్యం...? ఎంత దెబ్బ కొట్టాడు ఈ భాస్కరావన్న కుర్రాడు?! 'వెంకన్నగరూ బుజాలు తడుముకోకండి. ఈ దేశంలో ప్రతివాడికి అంతో ఇంతోవున్న గొప్ప టాలెంటులెండి ఇది. అంతే, చాలా థాంక్సుమరి.' అంటు వెనుదిరగబోయి మరల ఆగి నా వంక సూటిగా చూసాడు. నా మనసంతా అదోకలాగ అయింది.

నేను తలవంచుకున్నాను. 'మొత్తానికి మిమ్మల్ని బుట్టలో పెట్టి పందెం గెలిచాను. అయాం సారీసర్. అసలు విషయం మీకు చెప్పలేదు. అసలు ఆ పన్నారావుకి నాకూ సంబంధం ఏం లేదు. వడ్డీల వెంకన్న ప్రభువు అనబడే మీవద్ద గ్యారంటీ లేకుండా అప్పు సంపాదించడం అన్న విషయం పైన నేనూ మా ఫ్రెండూ 'బెట్' వేసుకున్నాము. అఫ్‌కోర్సు నేనే గెలిచాననుకోండి. మీరు ఇచ్చినంత పని చేసారుగా. ఇక వెళ్ళి వాడి దగ్గర 'బెట్' వసూలు చెయ్యాలి...' గలగల నవ్వి '........!!' కళ్ళు తేలేసాను. గడుసు పిండంలాగ వున్నాడు కుర్రాడు.

'ఇంతకీ ఆ ఫ్రెండ్ పేరు నేను చెప్పనే లేదు మీకు...' నన్నాడు. తెల్లమొహంవేసి చూసాను. '........!?' 'చెప్పమంటారా?' తల వూపాను.

'అతని పేరు పాపారావు. మీ సుపుత్రుడే! చివరిగా మీకు ఓ చిన్న సలహా. చాలా చవకయినదేలెండి. ఇక ముందు ఎప్పుడూ ఇలాంటి ఉచ్చు సలహాలిచ్చి ఎవర్నీ యేబ్రాయినికూడా పాడుచెయ్యటానికి ప్రయత్నించకండి. సారీ? బై. బై." అని,

–అతను– ఆ భాస్కరావు గబగబా వెళ్ళిపోయాడు.

నేను...తెల్లమొహం వేసుకుని చూస్తూ నిలబడిపోయాను. ఎంత పనయిపోయింది! చివరికి నా సుపుత్రుడు 'పాపన్న' కూడా నా మీద పందేలు కాయటం మొదలు పెట్టాడన్నమాట! నేను పడుతున్న శ్రమంతా వాడి కోసం కాక ఎవరికోసం? నిజమే. గతంలో 'పెట్టుబడి లేదు'గదా అని అడ్డమయిన సలహాలతో 'వాడి' బుర్రని నింపటానికి నేను ప్రయత్నించిన అనేక సందర్భాలున్నాయి అవన్నీ నా తలపుకి వచ్చాయి. నిజమే. నేను పట్టుకున్న కుందేటికి మూడే కాళ్ళు! గటిగానే మొట్టికాయ తిన్నాను. కొంతసేపు తర్వాత– కంగుతిన్న 'నాలోని వెంకన్నగాడ్ని' హేళనగా చూసి నేనె గలగలా నవ్వుకున్నాను. యాన్ అసెన్స్ యానిమల్ ఇన్‌స్టింక్ట్, ఇక మా పాపన్నని ఏమని తప్పు పట్టగలను ?